

మిగతా 2లో

## గ్రంథాలయం జ్ఞాన సంపద పఠనం చేస్తే భవిష్యత్తు


# సిద్దిపేట సంగారెడ్డి మెదక్

ఆదివారం 23 నవంబర్ 2025 | పేజీలు : 10


# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు



మిగతా 2లో



మిగతా 2లో

## చెరుకు టన్నుకు రూ.500 బోనస్ ప్రకటించాలి

-చెరుకు రైతులను ఆదుకోవాలంటూ ఎంపి సురేష్ శెట్కార్, టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి తో కలిసి పరిశ్రమల శాఖా మంత్రి మంత్రి శ్రీధర్ బాబు విన్నవించిన సిడిసి చైర్మెన్లు.

చెరుకు రైతుల పక్షాన మంత్రి శ్రీధర్ బాబు ను కలిసిన తెలంగాణ రాష్ట్రం లోని 7 గురు సిడిసి చైర్మెన్లు

# గ్రంథాలయం జ్ఞాన సంపద పఠనం చేస్తే భవిష్యత్తు బంగారం

## జిల్లా ఎస్ పి పారితోష్ పంకాజ్ పి చంద్రశేఖర్ రెడ్డి ఐ ర్ సుధాకర్ నాయక్

నారాయణఖేడ్ నవంబర్ 23 (ప్రజా జ్యోతి) సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పీర్ల తండా పంచాయతీలోని కింది తండాలో శనివారం సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయం, స్టడీ సర్కిల్ ను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ , ఎమ్మెల్యే సోదరుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి, ఐ ఆర్ ఎస్ సుధాకర్ నాయక్ ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగ జిల్లా ఎస్ పి పారితోష్ పంకాజ్, ఎమ్మెల్యే సోదయుడు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పి చంద్రశేఖర్ రెడ్డి,ఐ ర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ...,. గ్రంథాలయలు జ్ఞాన సంపద అని విద్యార్తులు పఠనం చేస్తే భవిష్యత్తు బంగారు భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కూడా ఈ ఫౌండేషన్ సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని ఇప్పుడు గిరిజన ప్రాతం కింద తండా నందు అనేకమంది విద్యార్థులు చదువుతున్నారని ఈ తండా లకు గ్రంథాలయం అవసరమని సర్వోదయ ఫౌండేషన్ సంస్థకు అడగగానే ఏర్పాటు చేసినందుకు సర్వోదయ ఫౌండేషన్ సంస్థ మేనేజ్మెంట్ సభ్యులందరికీ ఎస్పీ విద్యార్థులు, యువత తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇలానే మీ సేవలు ప్రతి ఒక్క పేద విద్యార్థులకు పేద ప్రజలకు అందించాలని దానికి మా సహకారం కూడా అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ డీఎస్పీ వెంకట్ రెడ్డి, సి ఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ శ్రీశైలం, సర్వోదయ ఫౌండేషన్ చైర్మన్,జీవుల నాయక్ మాజీ ఎంపీపి,ఈశ్వరప్ప. ప్రభాకర్ రెడ్డి మాజీ సర్పంచ్ లు, సిద్ధారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ,అశోక్ పాటిల్,బీ రాజు,రజినీకాంత్, రాజు గౌడ్, శివ, సంగారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.




# చెరుకుకు టన్ను కు రూ.500 బోనస్ ప్రకటించాలి

**సంగారెడ్డి, నవంబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి**
...చెరుకు రైతులకు టన్ను కు రూ.500 బోనస్ ప్రకటించాలని, చెరుకు రవాణా సందర్భంగా టోల్ గేట్ రుసుం మాఫీ చేయాలని కోరుతూ శనివారం జహీరాబాద్ ఎంపీ సురేష్ షట్కర్, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మల జగ్గారెడ్డి లు మంత్రి శ్రీధర్ బాబును కలిసి వినతి పత్రం అందజేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాంత్రీకరణ పథకాన్ని సిడిసి ల ద్వారా నిధులిచ్చి అమలు చేయాలన్నారు. అలాగే చెరుకు రైతులకు సిడిసి ద్వారానే ఎరువులు అందించాలని, ఫ్యాక్టరీల కు చెరుకు ను సాఫీగా రవాణా చేసేలా అంతర్గత రోడ్ ల నిర్మాణానికి నిధులు సమకూర్చాలని మంత్రిని కోరారు . చెరుకు రైతుల కు డ్రిప్ ఇరిగేషన్ కు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సంగారెడ్డి సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి తో పాటు గాయత్రి, గణపతి, మధుకాన్, కాకతీయ, కృష్ణవేణి, గంగా కావేరి ఫ్యాక్టరీ ల పరిధి లోని సిడిసి చైర్మెన్ లు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)**
మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలని కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కార్యక్రమం అనంతరం పట్టణంలోని రాయరావు చెరువులో ఉచిత చేప పిల్లలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ నియోజకవర్గ పరిధిలోని (108) మత్స పారిశ్రామిక సహకార సంఘంలో గల 5668 మంది సభ్యులకు జీవనోపాధి కలుగుట వలన వారి జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. మత్స్యకారులు ఆర్థికంగా బలోపేతం అవ్వడమే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. చెరువులు 93వేల ఐదు వందల చేప పిల్లలను పంపిణీ చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గం ఇంచార్జ్ రాజిరెడ్డి, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్: మంత్రి**

**నర్సాపూర్ (ప్రజాజ్యోతి)** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ అండగా ఉన్నాయని కార్మిక గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి అన్నారు. శనివారం నర్సాపూర్ పట్టణ పరిధిలోని




శ్రీ సాయి కృష్ణ గార్డెన్ లో ఏర్పాటుచేసిన కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, కలెక్టర్ రాహుల్ రాజ్ తో కలిసి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా పేదింటి ఆడపడుచుల వివాహాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 21 వేల కోట్లతో మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నామని తెలిపారు. ఎనిమిది వేల కోట్లతో ఉచిత బస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని స్పష్టం చేశారు. జిల్లావ్యాప్తంగా 1,27,000 కుటుంబాలకు ( గృహజ్యోతి) ఉచిత కరెంట్ ఇచ్చామని, 26 వేల కుటుంబాలకు 500 కే గ్యాస్ కనెక్షన్ అందించమన్నారు. 900 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టి దానికి 57 వేల కోట్లు లబ్ధిదారుల ఖాతాలో జమ చేసినట్లు తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 6 గ్యారంటీలు అమలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు వడ్డీ లేని రుణాలు,బ్యాంకు లింకేజీ ద్వారా లోన్లు ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. మహిళలు ఉచిత బస్సు సౌకర్యం ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ , సుహాసిన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, నియోజకవర్గ ఇన్చార్జ్ రాజిరెడ్డి, ఆర్డిఓ మైపాల్, మండలాల తాసిల్దార్ లో, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరండి..! చేర్పించండి..!!

### టిఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్ పిలుపు

**జహీరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి న్యూస్)** బీసీ రాజ్యాధికారం సాధనే లక్ష్యంగా ఏర్పడి పోరాహర్నిశలు బీసీ ల అభ్యుదయం, సబ్బండ వర్గాలలోని పేద ప్రజల కొరకు పని చేస్తున్న ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నాయ కత్వంలో పని చేయుటకు ముందుకు రావా లని టిఆర్పీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ్యోతి పండల్ ప్రజలకు, యువతకు పిలుపు నిచ్చారు. రాబోయే 2028 వ సంవత్సరంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ తెలంగాణలో అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అయితే ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా పార్టీలో చేరే వాళ్ళు తమను గాని ఆయా జిల్లా అధ్యక్షులను కలిసి పార్టీలో చేరాలని సూచించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు అనిల్ 92473 74451, మెదక్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ 95428 54882, సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బిక్షపతి 97049 51951 లను సంప్రదించి బీసీ ఉద్యమంలో చేరాలని జ్యోతి పండల్ కోరారు. రాబోయే స్థానిక సంస్థల్లో టిఆర్పీ పార్టీ తన సత్తా చాటనుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు

# మమ్మల్ని రుణ విముక్తి చేయాలి

### మంత్రి కి ఘనాపూర్ పిఏసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి



**కొల్చారం (ప్రజాజ్యోతి) నవంబర్ 22 :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రుణమాఫీ చిన్నా ఘన్ పూర్ కు రైతులకు వర్తించలేదని పిఏసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకట్ స్వామి దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రం అందజేశారు. రుణమాఫీ కార్యక్రమం రైతులకు ఎంతో మేలు జరిగే విధంగా ఉందని భావించిన చిన్నగనాపూర్ పిఏసిఎస్ సంఘంలో 610 మంది సభ్యులు ఉండగా ఇందులో 121 మందికి మాత్రమే రుణమాఫీ వర్తిస్తుందని అధికారులు నివేదిక తయారు చేశారు. ఇంతవరకు చిన్నగనాపూర్ పీ ఎస్ సి ఎస్ సంఘంలో ఒక్కరికి కూడా రుణమాఫీ కాలేదని పిఏసిఎస్ చైర్మన్ మధుసూదన్ రెడ్డి వాపోయారు. చిన్న గణపూర్ పిఏసిఎస్ సంఘ సభ్యులకు రుణ విముక్తి చేయాలని మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామికి రుణమాఫీ విజ్ఞప్తి చేశారు.

# ఐటిఐ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలి

### -ఐటిఐ కళాశాల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపాలి

### -ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్



**సంగారెడ్డి , నవంబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** ఐటిఐ కళాశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కళాశాల ముందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కిందిదొడ్డి సతీష్ మాట్లాడుతూ.... ఐటిఐ కళాశాలలో తాగే నీరు లేక విద్యార్థులు మధ్యాహ్నం తిన్న తర్వాత తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు. విద్యార్థులకు తగ్గదానికి నీటి సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు. ఐటిఐ కళాశాలలో విద్యార్థులకు వాష్రూమ్స్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతూ బయటకు వెళ్తున్న పరిస్థితి ఉందన్నారు. తరగతి గదులలో ఫ్యాన్లు, సరైన ఎక్విప్మెంట్స్ లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఐటిఐ కళాశాల వద్ద ఆర్టీసీ బస్సులు ఆపకపోవడం వల్ల విద్యార్థులు క్లాస్ కి ఆలస్యంగా వెళ్ళడం వల్ల కొన్ని క్లాసెస్ మిస్ అవుతున్నారన్నారు. కాబట్టి అధికారులు వెంటనే స్పందించి ఐటిఐ కళాశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు లక్ష్మణ్, మధు, అరవింద్, రఘు, అనిత్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వీక్లీ పెరేడ్.., పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా కీలకం

### క్రమశిక్షణతో విధులు నిర్వహించి పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలి

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్



**సంగారెడ్డి , నవంబర్ 22 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :-** సంగారెడ్డి జిల్లా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఆదేశానుసారం శనివారం నాడు, ఆర్మూడ్ రిజర్వ్ పోలీసులకు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్స్ నందు వీక్లీ పరేడ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. పోలీస్ శాఖలో ఫిజికల్ ఫిట్నెస్ చాలా ముఖ్యం అని, శారీరకంగా, మానసికంగా ఫిట్ గా ఉన్నప్పుడే ఎలాంటి పరిస్థితులలోనైనా సమర్ధవంతంగా విధులను నిర్వర్తించగలం అన్నారు. జిల్లా ఆర్మూడ్ సిబ్బందితో పాటు సివిల్ సిబ్బందికి వీక్లీ పరేడ్ నిర్వహించాలని అధికారులకు సూచించడం జరిగింది. ప్రతి రోజు యోగా, వ్యాయామం చేస్తూ.. ఫిజికల్ ఫిట్ నెస్ ను కాపాడుకోవాలని అధికారులకు సూచించడం జరిగింది. జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అంకిత భావంతో పని చేయాలని, తమ, తమ స్టేషన్ పరిధిలో గల హిస్టరీ షీటర్ల గురించి పూర్తి అవగాహన కలిగి, నిఘా ఉంచాలని, విలేజ్ విసిటింగ్ లో భాగంగా మన చుట్టూ జరుగుతున్న ఆస్థి సంబంధిత, సైబర్ నేరాలు, ఆన్లైన్ బెట్టింగ్స్, ట్రాఫిక్ రూల్స్, రోడ్డు ప్రమాదాలు, గురించి ప్రజలలో కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాల న్నారు. సిబ్బందికి, వ్యక్తిగత సమస్యలు ఉన్న, డ్యూటీ పరంగా ఎలాంటి సమస్య ఉన్న, అధికారుల దృష్టికి తీసుకురావలని అన్నారు. చెడు వ్యసనాలకు, చెడు స్నేహాలకు అలవాటు పడి, విధులలో నిర్లక్ష్యం వహించి, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తిస్తే, సహించేది లేదని శాఖ పరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. ఈ వీక్లీ పరేడ్ లో ఆర్.ఐ.లు శ్రీనివాస్ రావ్, రాజశేఖర్ రెడ్డి, డానియెల్, ఆర్.ఎస్.ఐ లు డ్రిల్ ఇన్స్ట్రక్టర్స్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# జిల్లా ఉన్నత పాఠశాల పరహరి గోడ. కూలిపోవడం రక్షణ లేని కిటికీలు మరమ్మతులకు నోచుకోని దుర్భర స్థితి



**కల్హే ర్. 22. నవంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హే ర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు చెందిన ప్రహరి గోడ కూలి. రక్షణకు కరువైంది. అసాంఘిక కార్యకలాపాలకు నిలయముగా మారుతున్నట్లు సమాచారం. గత కొన్ని సంవత్సరాలుగా భవనానికి చెందిన ప్రహరీ గోడ కూలిపోవడం మరియు కిటికీలు ఊడిపోవడం వాటికి తగిన రక్షణ లేకపోవడం వలన పాఠశాల ప్రహరీ గోడను కులాడం వలన పశువులు కుక్కలు పందులు. మత్తులో ఉన్న మహానుభావులు నిద్రించడానికి అనువుగా మారిందని స్థానిక ప్రజలు చర్చించు కుంటున్నారు. ఒక పక్కన పోలీస్ స్టేషన్ ఒక పక్కన మండల తహసీల్దార్ ఆఫీస్ కార్యాలయం ఐకెపి భవనము. మరియు దానికి ఎదురుగా బ్యాంక్ కార్యాలయము వంటివి దగ్గర ఉన్న రక్షణకు కరువైనట్టు మరమ్మత్తులకు నోచక. ఎన్నో సంవత్సరాల నుంచి ప్రహరీ గోడ కూలిన పట్టించుకునే ప్రజానాయకులు గానీ ప్రభుత్వ అధికారులు.ముందుకు రావడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులు స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



## తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సమక్షంలో భారీగా చేరికలు...

### మెదక్ ఎంపీ ఇండిపెండెంట్ అభ్యర్థి ఉట్ల రమేష్ ఆధ్వర్యంలో 50 మందితో జాగృతి పార్టీలో చేరిక

మనోహరాబాద్, నవంబర్ 22( ప్రజా జ్యోతి) మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని స్వతంత్ర అభ్యర్థిగా గత ఎన్నికల్లో పోటీ చేసిన ఎంపీ అభ్యర్థి( ఓట్ల రమేష్ ముదిరాజ్ ) శనివారం, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు అయినా కల్వకుంట్ల కవిత నివాసంలో 50 మంది కార్యకర్తలతో పార్టీలో చేరారు. స్వతంత్ర అభ్యర్థి ఓట్ల రమేష్ మాట్లాడుతూ కల్వకుంట్ల కవిత అడుగుజాడలు నడుస్తూ ముందుకు ఉద్యమం కూడా నిర్వహిస్తాం కవితపై ఎవ్వరు ఇలాంటి ఆరోపణలు చేసిన ఊరుకునేది లేదని స్వతంత్ర అభ్యర్థి మెదక్ నుంచి పోటీ చేసిన ఓట్ల రమేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, ఎల్లయ్య, రాజు, మల్లేష్ యాదవ్, పలువురు బీసీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని జాగృతి పార్టీలో చేరారు.

## బట్టి ని పరామర్శించిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు



**మెదక్ (ప్రజాజ్యోతి )** మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ బట్టి.జగపతికి హైదరాబాదులోని అపోలో ఆసుపత్రిలో కాలికి శస్త్ర చికిత్స జరిగింది. ఈ సందర్భంగా శనివారం అపోలో ఆసుపత్రిలో బట్టి.జగపతిని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు.హరీష్ రావు,మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మ దేవేందర్ రెడ్డి లు పరామర్శించారు.బట్టి జగపతి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నా రు.ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని తెలిపారు. అనంతరం డాక్టర్ తో మాట్లాడి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు.వీరి వెంట మెదక్ పట్టణ పార్టీ కన్వీనర్ మామిళ్ల.ఆంజనేయులు, శంకరంపేట మండల పార్టీ అధ్యక్షులు పట్లోరి.రాజు,జగపతి కుటుంబ సభ్యులు సతీమణి లలిత కుమారుడు బట్టి.ఉదయ్, తదితరులు ఉన్నారు.

# కార్మికుల హక్కుల 4 లేబర్ కోడ్స్ కార్మికులను బానిసలుగా మారుస్తాయి

### లేబర్ కోడ్స్ కాదు యాజమాన్యాల ప్రయోజనాలు కాపాడే కోడ్స్

### సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

పరిధిలోని మల్లేపల్లి చౌరస్తాలో సిఐటియు ఆధ్వర్యంలో నిరసన. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ కాపీల దగ్ధం చేశారు.

అంతరం సాయిలు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి నాలుగు లేబర్ కోడలను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం వల్ల కార్మికులకు చాలా నష్టం కలిగే పరిస్థితి ఏర్పడతా ఉంది కాబట్టి ప్రస్తుతం ఎన్నో పోరాటాల ఫలితంగా సాధించుకున్నటువంటి జీవులను ఈరోజు మార్చేసి పెట్టుబడిదారులకు కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా ఈ నాలుగు లేబర్ కోడలను కోడులను తీసుకురావడం అనేది



కేంద్ర ప్రభుత్వం సిగ్గుచేటు అన్నారు. ఈ నాలుగు లేబర్ కోర్టులను సంహరించుకోకపోతే కార్మికులు కర్షకులు రైతులు కూలీలు అందర్నీ ఏకతాటిపైకి తీసుకువచ్చి నాలుగు లేబర్ కోడులను సంహరించేంతవరకు కోడులను రైతులను కూలీలను కార్మికులను అందర్నీ ఐక్యపరిచి కేంద్ర ప్రభుత్వం మెడలు వంచే దిశగా ప్రయత్నం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ ఇండస్ట్రియల్ క్లస్టర్ సిఐటియు నాయకులు శ్రీధర్, సిఐటియు కొండాపూర్ మండలం నాయకులు రాజయ్య వివిధ పరిశ్రమ యూనియన్ల నాయకులు పరమేశ్వర్, రమేష్,ఆలీ, రవి, మల్లేష్, సాంబయ్య, రాజు, దశరథ్ పాల్గొన్నారు.

# అభివృద్ధికి నోచుకొని కొండాపూర్ మండల కేంద్రమైన గ్రామం

### కూరగాయల మార్కెట్ బ్యాంకు లేక గ్రామస్తులకు ఇబ్బంది.

### మండలం ఏర్పాటయి 40 సంవత్సరాలు కావస్తున్న మారని మండలం.

**కొండాపూర్ ప్రజా జ్యోతి**

కొండాపూర్ మండల కేంద్రంగా ఏర్పాటై 40 సంవత్సరాలు గడుస్తున్న మండల కేంద్రంగా అభివృద్ధి నోచుకోలేక సమస్యల వలయంగా మండల కేంద్రం దర్శనమిస్తుంది. సుమారు 35 40 సంవత్సరాల నుండి ఎందరో నాయకులు ఎమ్మెల్యేలుగా ఎంపీలుగా నాయకులుగా కొండాపూర్ మండలం నుండి అత్యధిక ఓట్ల మెజార్టీ గా గెల్పొందినారు. గతంలోఉమ్మడి మెదక్ జిల్లా నుండి



నూతనంగా నియోజకవర్గాలుగా ఏర్పడిన కూడా ఎన్నో ప్రభుత్వాలు మారిన అభివృద్ధికీ నోచుకోలేక వెనుకబడిన మండల ప్రాంతంగా మిగిలింది. కొండాపూర్ మండల కేంద్రంలో లేని వసతుల్లో ముఖ్యంగా, బ్యాంకు లేకపోవడం ప్రజలు ముక్కుమీదవేలేసుకుంటున్నారు. ఇకనైనా స్థానిక ఎమ్మెల్యే గారు, రాష్ట్ర చైర్మన్, జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ గారు, నియోజకవర్గ స్థాయి నాయకులు, ఉన్నత అధికారులు స్పందించి, కొండాపూర్ మండల కేంద్రానికి సంబంధించి 24 గ్రామపంచాయతీ ఉన్న ఆయా గ్రామా ప్రజలు గిరిజన తండాలో రైతులు కొండాపూర్ మండలంలో అభివృద్ధికి సంబంధించిన ఓ మార్కెట్ యార్డ్, బ్యాంకు,మరియు కొండాపూర్ గ్రామానికి చరిత్ర కలిగిన శాతవాహనులు గతంలో పాలించిన చరిత్ర మరియు శ్రీకృష్ణుడు నడిచిన నేలగా చరిత్ర చెప్పుకుంటున్నది. ఇట్టి చరిత్ర కలిగిన పురావస్తు ప్రదర్శన పర్యాటక కేంద్రంగా తీర్చి అభివృద్ధి బాటలో నడపవలసిందిగా మండల ప్రజలు గ్రామ ప్రజలు కోరుకుంటున్నారు.

# అందోలు లో ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపుతలేరు..

### -చర్యలు తీసుకోవాలంటూ గ్రామస్తుల వినతి

**అందోలు, నవంబర్22, (ప్రజాజ్యోతి):** ఆర్టీసీ బస్సు డ్రైవర్లు, కండక్టర్ల నిర్లక్ష్యంతో అందోలులో ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ స్టాప్ ఉన్నప్పటికీ బస్సులు ఆపడం లేదంటూ అందోలు గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తూ సంగారెడ్డి పట్టణంలోని రీజినల్ మేనేజర్ తో పాటు డిపో మేనేజర్లకు శనివారం వినతి పత్రాన్ని అందజేశారు. ఆర్టీసీ బస్సు తమ గ్రామం అయిన అందోలులో ఎందుకు ఆపడం లేదంటూ పలువురు ప్రయాణికులు డ్రైవర్లను, కండక్టర్లను నిలదీయగా స్టాప్ లేదు.. ఆపడం కుదరదు.. అంటూ ప్రయాణీకులతో దురుసుగా ప్రవర్తిస్తున్నారని వాపోయారు. ఆర్డీవో కార్యాలయంతో పాటు, విద్యాలయాలకు హబ్ గా ఉన్న ఆందోలులో ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపకపోవడం పట్ల పరిసర గ్రామాల ప్రజలు కూడా తమ అసహసానాన్ని వ్యక్తం చేస్తున్నారు. మెదక్, నారాయణఖేడ్ ప్రాంతాల నుండి జోగిపేట మీదుగా సంగారెడ్డి, పఠాన్ చెరువు, హైదరాబాద్ వెళ్లే ప్రతి బస్సు అందోలు మీదుగానే వెళు తుందని, అయినా ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు అందోలు స్టేజీ వద్ద ఆగడం లేదని అన్నారు. గతంలో ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు అందోలు స్టేజీ వద్ద ఆగేవని కానీ కొంత కాలంగా ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు అందోల్ స్టేజీ వద్ద ఎందుకు ఆపడం లేదో తెలియడం లేదన్నారు. ఇదే అంశాన్ని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకుండా పోయిందన్నారు. తమ విన్నపాన్ని పరిగణలోకి తీసుకుని ఆందోలు స్టేజ్ వద్ద ఆర్టీసీ ఎక్స్ ప్రెస్ బస్సులు ఆపే విధంగా చర్యలు తీసుకోవాలని, ప్రయాణికులతో డ్రైవర్లు, కండక్టర్లు దురుసుగా ప్రవర్తించకుండా చూడాలని కోరారు.



# సిర్గాపూర్ పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పి ఆకస్మికంగా తనిఖీ

ప్రతి కేసులో న్యాయమైన ఇన్వెస్టిగేషన్ చెయ్యాలి... ప్రజలకు పోలీసులు అండగా నిలవాలి..

అక్రమ రవాణాకు తావు లేకుండా సరిహద్దులో నిఘా కట్టుదిట్టం చెయ్యాలి...

ఆన్లైన్ బెట్టింగ్స్, బెట్టింగ్ ఆప్స్ మరియు సైబర్ నేరాల గురించి, ప్రజలకు అవగాహన కల్పించాలి: జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్

సిర్గాపూర్ నవంబర్ 22(ప్రజాజ్యోతి): సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ పోలీసు స్టేషన్ ను జిల్లా ఎస్పి పరితోష్ పంకజ్ శనివారం ఆకస్మికంగా తనిఖీ. పోలీసు స్టేషన్ ఆవరణ పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం స్టేషన్ రికార్డ్ లను తనిఖీ చేస్తూ...అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును త్వరితగతిన పూర్తి చెయ్యాలని, ప్రతి గ్రామాన్ని సందర్శించి, చుట్టూ జరుగుతున్న వివిధ రకాల నేరాలు, ఆన్లైన్ మోసాల గురించి ప్రజలల్లో అవగాహన కల్పించాలని ఎస్.హెచ్.ఓ కు సూచనలు చేశారు. సరిహద్దు ప్రాంతాల నుండి ప్రభుత్వ నిషేధిత గంజాయి, అక్రమ మద్యం అక్రమ రవాణా జరగకుండా చెక్ పోస్టులను నిర్వహిస్తూ నిఘా కట్టు దిట్టం చెయ్యాలన్నారు. సరిహద్దు ప్రాంతాలల్లో, ప్రధాన కూడలిలో సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చచేయ్యాలన్నారు. ఆన్లైన్ మోసాలు, బెట్టింగ్ యాప్స్, రోడ్డు ప్రమాదాల నివారణకై ప్రజలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, యస్.హెచ్.ఒ కు సూచనలు చేశారు. ఈ తనిఖీలో జిల్లా ఎస్పీ తో పాటు నారాయణఖేడ్ డిఎస్పి వెంకట్ రెడ్డి, కంగ్టీ సిఐ వెంకట్ రెడ్డి ఉన్నారు.





## వసతి గృహాల ఆకస్మికంగా తనిఖీ

**సంగారెడ్డి గిరిజన అభివృద్ధి శాఖ అధికారి బి వెంకటేష్.**

కల్హేర్. 22. నవంబర్ ప్రజా జ్యోతి నారాయణఖేడ్ నియోజకవర్గంలోని ప్రత్యేకంగా నిర్వహిస్తున్న గిరిజన ప్రభుత్వ బాలుర గిరిజన ఆశ్రమ పాఠశాల జూకల్ . గిరిజన బాలికల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ లో భాగంగా సంగారెడ్డి జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి బి వెంకటేష్. తనఖీ నిర్వహించారు. విద్యార్థుని విద్యార్థులతో చర్చ గోష్ట లో మాట్లాడుతూ పదవ తరగతి లో ఉత్తీర్ణత ఫలితాలు సాధించాలని పట్టుత్వం కృషి పట్టుదల సమన్వయం ఉన్నత విద్య శిఖరాలు అందుకోవాలని ఆశయాలతో విద్యార్థిని విద్యార్థులు ముందుకు సాగాలని కష్టపడి చదివి దేశానికి రాష్ట్రానికి ఊరుకు సేవ చేయాలని తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చాలని విద్యార్థులతో చర్చ గోష్టిలో తెలిపారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార విషయాలపై విద్యార్థులతో రుచికరమైన ఆహారం అందిస్తున్నారని విద్యార్థులు తెలపడం జరిగింది.. ఉపాధ్యాయులకు మంచి ఉత్తీర్ణత శాతం రావాలంటే అన్ని విద్యార్థులకు రివిజన్ మెథడ్ లో బోధన బోధించాలని ఫలితాలు రావాలని ఉపాధ్యాయులకు సూచించారు స్పెషల్ క్లాసులు నిర్వహించాలని చెప్పారు అనంతరంవిద్యార్థులతో కలిసి మధ్యాహ్నం భోజనం చేశారు.మెను గురించి చర్చించడం జరిగింది . వారి సమాధానంలకు సంతృప్తి వ్యక్తం చేశారు ఉపాధ్యాయులు మరియు హెచ్ డబ్ల్యు బాలమణి. సిబ్బంది ఉన్నారు

## బాలికల ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని ప్రారంభించిన

### శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



కల్హేర్. 22. నవంబర్ ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గంలోని జిల్లా బాలిక ఉన్నత పాఠశాలలో ఈరోజు సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నూతన గ్రంథాలయం మరియు స్టడీ సర్కిల్ ఏర్పాటు చేసినందున గ్రంథాలయాన్ని ప్రారంభించిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో సిర్గాపూర్ మండల కేంద్రంలో కూడా ఈ ఫౌండేషన్ సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని పట్టణంలోని జిల్లా బాలికల ఉన్నత పాఠశాల నందు అనేకమంది విద్యార్థులు చదువుతున్నారని ఈ పాఠశాలకు గ్రంథాలయం అవసరమని సర్వోదయ ఫౌండేషన్ సంస్థకు అడగగానే ఏర్పాటు చేసినందుకు సర్వోదయ ఫౌండేషన్ సంస్థ మేనేజ్మెంట్ సభ్యులందరికీ ఎమ్మెల్యే. విద్యార్థుల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇలానే మీ సేవలు ప్రతి ఒక్క పేద విద్యార్థులకు పేద ప్రజలకు అన్ని రకాల విద్య వైద్య సౌకర్యాలు.అందించాలని దానికి పూర్తి సహకారం ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం జరిగింది ఇవ్వడం జరిగింది సుధాకర్ నాయక్ ఐ ఆర్. ఎస్. సర్వోదయ ఫౌండేషన్ చైర్మన్,జీవుల నాయక్ మాజీ ఎంపీపి,అశోక్ రెడ్డి పాక్స్ ఛైర్మెన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు ప్రజా నాయకులు ప్రజలు అభిమానులు పాల్గొన్నారు

## హిందువులు సంఘటితంగా ఉండాలి

### -పార్టీలకు అతీతంగా యువత ఉత్సవాల్లో పాల్గొనాలి

### -తాలెల్మలో హనుమాన్ చాలీసా పారాయణము సందర్భంగా హిందూ సంఘాల నాయకులు



**అందోలు, నవంబర్22, (ప్రజాజ్యోతి):** పార్టీలకు అతీతంగా యువత, హిందువులు సంఘటితంగా ఉంటూ హిందూ పండుగలు ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని హిందూ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. విశ్వ హిందూపరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో శనివారం అందోలు మండలం తాలెల్మ గ్రామంలో 50వ వారం హనుమాన్ చాలీసా పారాయణం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం లో హిందూ సంఘాల నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామంలో విజయవంతంగా 50 వారాలుగా చాలీసా పారాయణం నిర్వహించడం హర్షించదగ్గ విషయం అన్నారు. హిందువులు సంఘటితంగా లేకపోతే భవిష్యత్తులో ప్రమాదకరమైన పరిస్థితులు ఎదుర్కొనవలసి వస్తుందని, మనలో మనం పార్టీల పేరుతో ఒకరినొకరు ఈసడించుకుంటే ఇతరులకు అలుసుగా మారతామని, దీనిని నివారించేందుకు యువకులు, ప్రజలు పార్టీలకు అతీతంగా హిందూ పండగలు, ఉత్సవాలు కలిసి ఘనంగా జరుపుకోవాలని అన్నారు. భవిష్యత్తు బాగుండాలంటే హిందూ యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, యువత ఆరోగ్యంగా ఉంటేనే దేశం అభివృద్ధి పథంలో కొనసాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పెద్దలకు, ప్రముఖులకు హిందూ సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బజరంగ్దళ్ ప్రఖండ ప్రముఖ్ కరుణాకర్, కార్యదర్శి వినయ్, వట్పల్లి మండల ధర్మ ప్రసారక్ విష్ణు, జోగిపేట ప్రఖండ ప్రముఖ్ రాకేష్ గౌడ్, చౌటకూర్ మండల గోరక్ష ప్రముఖ్ చంద్రశేఖర్, బజరంగ్ దళ్ అందోల్ మండల సంయోజక్ ఆంజనేయులు, విహెచ్ పి అందోల్ మండల సంయోజక్ హనుమాన్ దాస్, బజరంగ్ దళ్ అందోల్ మండల సహ సంయోజక్ దత్తు, హిందూ సంఘాల నాయకులు ప్రవీణ్ రెడ్డి, ప్రభు గౌడ్, పోచయ్య, గ్రామ యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ రీజియన్ 17. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంపాక్ట్ మెంటల్ వెల్నెస్ స్కిల్స్ డెవలప్‌మెంట్







## , తేదీలు 21 22 నవంబర్. ఇంపాక్ట్ మెంటల్ వెల్నెస్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. .

**కల్హే ర్. 22. నవంబర్ ప్రజా జ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ని నియోజకవర్గంలో పలు సంస్థలు క్లబ్లు పాఠశాల ఆధ్వర్యంలో జిల్లా గా రాష్ట్రం గర్వపడేలా నిర్వహించిన జిల్లా గా రాష్ట్రం గర్వపడేలా నిర్వహించిన. కార్యక్రమాలు పూర్తికవ్వడం శుభపర్ణామమని ఇట్టి కార్యక్రమాలు నిర్వహించడానికి స్వయాన ఎమ్మెల్యే ఎంపీ స్థానిక యువత వక్తలు పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థులు విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం గొప్ప పరిణామం. కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి పలువురు ప్రతిష్టాత్మక మోటివేషనల్ స్పీకర్లు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత శ్రీ గంప నాగేశ్వర్ రావు గారు,లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ అమర్నాథ్ గారు హాజరై విద్య, వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆరోగ్యం, లక్ష్యనిర్ధారణ వంటి అంశాలపై విద్యార్థులకు, యువతకు విలువైన సందేశాలు అందించారు.

అదనంగా సబ్–కలెక్టర్ శ్రీమతి ఉమాహారతి గారు, ఎం.ఎల్.ఏ శ్రీ సంజీవ రెడ్డి గారు, శ్రీ శ్రీపాదరం గారు, శ్రీ సుదీర్ సంద్ర గారు, భాస్కర్ యోగి గారు,కళింగ కృష్ణ కుమార్ గారు, రఫీ గారు, విశ్వనాధం మాస్టర్, సుధీర్ బంధం గారు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు.కార్యక్రమం విజయవంతమైన నిర్వహణలో ఐసీఐ రీజినల్ ప్రెసిడెంట్ శ్రీ సంతోష్ కుమార్ గారు, లయన్స్ క్లబ్ నారాయణఖేడ్ ప్రెసిడెంట్ శ్రీ సాయి సంగమేశ్వర్ గారు, లయన్స్ క్లబ్ సభ్యులు, నారాయణఖేడ్ ఐసీఐ సభ్యులు మరియు ఇంపాక్ట్ ట్రైనర్లు కీలక పాత్ర పోషించారు

**మెంటల్ వెల్నెస్ స్కిల్ విద్యార్థిని విద్యార్థులకు అవగాహన.**

**ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు డాక్టర్ పి సంజీవరెడ్డి.**

**కల్హే ర్. 22. నవంబర్ ఓప్రజా జ్యోతి)** నారాయణఖేడ్ ఆధ్వన ఇంపాక్ట్ మెంటల్ వెల్నెస్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల నుండి పలువురు ప్రతిష్టాత్మక మోటివేషనల్ స్పీకర్లు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా ఇంపాక్ట్ ఫౌండేషన్ అధినేత శ్రీ గంప నాగేశ్వర్ రావు గారు,లయన్స్ క్లబ్ డిస్టిక్ గవర్నర్ అమర్నాథ్ గారు హాజరై విద్య, వ్యక్తిత్వ వికాసం, మానసిక ఆరోగ్యం, లక్ష్యనిర్ధారణ వంటి అంశాలపై విద్యార్థులకు, యువతకు విలువైన సందేశాలు అందించారు.

అదనంగా సబ్–కలెక్టర్ శ్రీమతి ఉమాహారతి గారు, ఎం.ఎల్.ఏ శ్రీ సంజీవ రెడ్డి గారు, శ్రీ శ్రీపాదరం గారు, శ్రీ సుదీర్ సంద్ర గారు, భాస్కర్ యోగి గారు,కళింగ కృష్ణ కుమార్ గారు, రఫీ గారు, విశ్వనాధం మాస్టర్, సుధీర్ బంధం గారు పాల్గొని కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చారు.కార్యక్రమం విజయవంతమైన నిర్వహణలో ఐసీఐ రీజినల్ ప్రెసిడెంట్ శ్రీ సంతోష్ కుమార్ గారు, లయన్స్ క్లబ్ నారాయణఖేడ్ ప్రెసిడెంట్ శ్రీ సాయి సంగమేశ్వర్ గారు, లయన్స్ క్లబ్ సభ్యులు, నారాయణఖేడ్ ఐసీఐ సభ్యులు మరియు ఇంపాక్ట్ ట్రైనర్లు కీలక పాత్ర పోషించారు

## కార్యకర్తకు కంటికి రెప్పలా కాపాడుతా కష్ట సుఖాల్లో తోడుంటా గుల్లపు మచ్చేందర్



**నారాయణఖేడ్ నవంబర్ 23( ప్రజా జ్యోతి)** సంగారెడ్డి జిల్లా మనూర్ మండల్ అల్లపూర్ గ్రామానికి చెందిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్గ గుల్లపు టీం సభ్యుడు అనుముల తుకారం తండ్రి మరణ వార్త తెలవగానే హుటా హుటిన హైదరాబాద్ నుండి నేరుగా అల్లపూర్ కు గుల్లపు మచ్చేందర్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టీం సభ్యులతో వారి ఇంటికి వెళ్ళి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించిన జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మెన్ గుల్లపు మచ్చేంద ర్, రాష్ట్ర ఆత్మ కమిటీ మాజీ డైరెక్టర్ అనుముల మారుతి,సిర్గాపూర్ మండల ఎ స్సి మోర్చ అధ్యక్షులు రాజు, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు రాములు,నరేష్ పాల్గొన్నారు.



# నిరుపేద విద్యార్థులకు సర్వోదయ ఫౌండేషన్ ఆదర్శం

## పాఠశాలలో లైబ్రరీ ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పిసంజీవ్ రెడ్డి






**నారాయణఖేడ్ నవంబర్ 22 (ప్రజా జ్యోతి)** సంగారెడ్డి నారాయణఖేడ్ ప ట్టణం లోని మున్సిపల్లో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన గ్రంథాలయం మరియు స్టడీ సర్కిల్ కేంద్రాన్ని ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...... నిరుపేద విద్యార్థులకు సర్వోదయ ఫౌండేషన్ విద్యార్థులకు అందిస్తున్న సేవలు ఆదర్శం గ ఉన్నాయని పాఠశాలలో లైబ్రరీ ప్రారంభించడం ఆనందంగఉందని ఎమ్మెల్యే డాక్టర్ పిసంజీవ్ తెలిపారు. సర్వోదయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గతంలో సిర్గాపూర్ మండల కేంద్రంలో కూడా గ్రంథాలయం ఏర్పాటు చేయడం జరిగిందని గుర్తుచేశారు. సేవా భావం కొనసాగింపులో భాగంగా శనివారం ఖేడ్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కూడ వందల సంఖ్యల పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం హర్షనీయం అన్నారు.ఇదే విధంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవాకార్యక్రమాలు నిర్వహించాలని,ఫౌండేషన్ నిర్వాహకులకు ఈ సందర్భంగా విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వ పరంగా ఏవిధమైన సహకారం కావాలన్నా అందిస్తాము అన్నారు.అనంతరం ఫౌండేషన్ చైర్మన్, సుధాకర్ నాయక్ మాట్లాడుతూ.. మనిషి ఆలోచన విధానాన్ని బట్టి,తమ సహచర స్నేహాన్ని బట్టి వ్యక్తి ఎదుగుదల ఉంటుంది అన్నారు.మంచి స్నేహితుల సహకారం ఉంటే ఉన్నతులుగా ఎదుగుతారు అన్నారు. తాను పుట్టిపెరిగిన ప్రాంతానికి తనవంతు సహాయసహకారాలు అందిస్తు న్నానని, విద్యార్థులు పుస్తకాలను కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలి అన్నారు. కార్యక్రమానికి ముందు పాఠశాల విద్యార్థు లు వారికి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకట్ రెడ్డి,సిఐ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై శ్రీశైలం, పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాదవరెడ్డి, నాయకు లు అశోక్ రెడ్డి,జీవుల నాయక్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.